జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం వైసిపి నాయకులు

నేడు సాగునీటి సంఘాల ఎన్నికలు

◆ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు ◆ సాయంత్రంలోపు ఫలితాలు వెల్లడి

పుట్లూరులో ఎన్నికల విధులకు వెళ్తున్న సిబ్బంది

సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం జరుగనున్నాయి. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను అధికార యంత్రాంగం పూర్తి చేసింది. అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవికి జరుగుతన్న ఈ ఎన్నికలు ఉదయం ప్రారంభమై మధ్యాహ్నం మూడు గంటల్లోపు ముగియనుంది. నామినేషన్ ప్రక్రియ అంతా పూర్తయ్యాక మూజువాని ఓటు ద్వారాగానీ, రహస్య ఓటింగ్ ద్వారా గానీ ఈ ఎన్నికల ప్రక్రియ జరుగనుంది.

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లాలో మొత్తం 149 సాగునీటి సంఘాలు, ఆరు డిస్ట్రిబ్యూటరీ సంఘాలున్నాయి. మొత్తం 149 సాగునీటి సంఘాలు 54 భారీ సాగునీటి సంఘాలుండగా, ఆరు మధ్య తరహా ఉండగా, 89 చిన్ననీటి పారుదల సంఘాలున్నాయి. శ్రీసత్యసాయి జిల్లా పరిధిలో 214 సూక్ష్మ సాగునీటి సంఘాలు, 16 మధ్యతరహా సంఘాలు ఉన్నాయి. డిస్ట్రిబ్యూటరీ సంఘాలకు ఈనెల 17వ తేదిన ఎన్నికలు జరుగనున్నాయి. సాధారణ సాగునీటి సంఘాలకు మాత్రం శనివారం జరుగనున్నాయి. వీటిల్లో ఇప్పటికే ఓటరు నమోదు ప్రక్రియ కూడా పూర్తయింది. ఓటరుగా గుర్తింపున్న వారు మాత్రమే ఈ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశముంటుంది.

ఏర్పాట్లు పూర్తి

ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు అవసర మైన ఏర్పాట్లను జిల్లా అధికార యంత్రాంగం పూర్తి చేసింది. గ్రామ స్థాయిలో జరుగుతున్న ఈ ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ మొదలు ఓటింగు వరకు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, నిర్వహణ ఏ విధంగా ఉంటుందన్న దానిపై ఇది వరకు శిక్షణను ఇచ్చియున్నారు. ఈ ఎన్నికల్లో ఎక్కడా ఎటువంటి ఘటనలు చోటు చేసుకోకుండా అవసరమైన బందోబస్తు చర్యలపై పోలీసు శాఖ దృష్టి సారించింది.

దశబ్దకాలం తరువాత ఎన్నికలతో గ్రామాల్లో హడావుడి

సాగునీటి సంఘాల ఎన్నికలు 2015 తరువాత ఇప్పుడు జరుగుతున్నాయి. అంతకు మునుపు ఎన్నికైన సంఘాల పదవీకాలం 2020తో ముగిశాయి. అప్పటి నుంచి సంఘాల ఎన్నికలు జరగలేదు. ఇప్పుడు జరుగుతుండటంతో గ్రామాల్లో రాజకీయ సందడి నెలకొంది. పోటీ చేసే అవుత్సాహికుల్లో ఉత్సహం నెలకొంది. ఇప్పటికే ఆయా రాజకీయ పార్టీలు ఎన్నికలు కసరత్తును పూర్తి చేశాయి. అధికార తెలుగుదేశం పార్టీ సాధ్యమైనంత వరకు ఏకగ్రీవం చేసుకునే విధంగా ప్రణాళికలు రూపొందించింది. నియోజకవర్గాల వారిగా ఎమ్మెల్యేలు దీనిపై దృష్టి సారించారు. ఇప్పటికే ఆయా గ్రామాల నాయకులతో మాట్లాడారు. ఇందులో ఎన్నింటిని ఏకగ్రీవం చేసుకుంటారు.. లేక ఎన్నికలు జరుగుతాయన్నది చూడాల్సి ఉంది.

రైతులను ఆదుకోవడంలో విఫలం

◆ ఎన్నికల హామీలను అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం మోసం

◆ రైతుకు అండగా వైసిపి భారీ ర్యాలీ

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

రైతులను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైసిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుకు అండగా వైసిపి అనే నినాదంతో ఆ పార్టీ ఆధ్వర్యంలో సత్యసాయి జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ పట్టణంలోని గణేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు కొనసాగింది. ఎద్దుల బండిలో నాయకులు వరి కంకులు, మొక్కజొన్న కంకులు చేత పట్టుకుని ప్రదర్శనగా వచ్చారు. అనంతరం కలెక్టరేట్ ముందు వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్, మాజీ ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను పూర్తిగా అమలు చేయలేదన్నారు. రైతులకు అండగా నిలబడాల్సిన ప్రభుత్వం వారిపట్ల వివక్ష చూపుతోందన్నారు. పెట్టుబడి సాయం ఇవ్వలేదని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయలేదని గిట్టుబాటు ధరలు అమలు చేయలేదని విమర్శించారు. హంద్రీనీవా కాలువను వెడల్పు చేయకుండా కేవలం లైనింగ్ చేయడం వల్ల ఉపయోగం లేదన్నారు. రైతు వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కూటమి ప్రభుత్వాన్ని రైతులే నిలదీసే సమయం వస్తుందన్నారు. ఖరీఫ్ సీజన్ ముగిసిందని కనీసం రబీ సీజన్‌లో అయినా రైతాంగాన్ని ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2025 బడ్జెట్‌లో అయినా రైతులకు ఎక్కువ నిధులు కేటాయించాలని కోరారు. రైతులు తిరగబడే పరిస్థితిని తెచ్చుకోవద్దని ప్రభుత్వానికి సూచిస్తున్నామన్నారు. వైసిపి రైతులకు అండగా ఉంటుందని వారి సమస్యలు పరిష్కారం కోసం ఆందోళనలు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. రైతులను ఇబ్బంది పెట్టిన ప్రభుత్వాలు ఏవీ నిలబడలేదని విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గుర్తించుకోవాలన్నారు. అనంతరం జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జులు దీపిక, మక్బూల్ బాషా, అత్తర్ చాంద్ బాషా, పుట్టపర్తి మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, వైస్ ఛైర్మన్‌లు తిప్పన్న, శ్రీలక్ష్మీ నారాయణ రెడ్డి, కన్వీనర్లు రంగారెడ్డి, పాదయాత్ర వాల్మీకి శంకర్‌తో పాటు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన వైసిపి శ్రేణులు పాల్గొన్నాయి.

కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు

మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు

ప్రజాశక్తి-హిందూపురం

కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసేలా సచివాలయ సిబ్బంది సమిష్టిగా పని చేయాలని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు తెలిపారు. పురపాలక సంఘం వ్యాప్తంగా అన్ని పోలింగ్ బూత్ అధికారులు పెండింగ్‌లో ఉన్న 1014 దరఖాస్తులను ఒక్కరోజులో పరిష్కరించడంతో బిఎల్ఒలను కమిషనర్ అభినందించారు. ఈ విషయంపై శుక్రవారం సాయంత్రం తన ఛాంబర్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తశుద్ధితో విధులు నిర్వహించాలనే భావన ఉంటే ప్రతి పనీ సకాలంలో పూర్తవుతాయన్నారు. బిఎల్ఒలు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించడమే అన్నారు. ఇది స్ఫూర్తితో ప్రతి సెక్రటరీ వారికి కేటాయించిన పనులను సకాలంలో పూర్తి చేయాలన్నారు. ప్రస్తుతం పురపాలక సంఘంలో జరుగుతున్న హౌస్ హోల్డ్ సర్వే, ఎంఎస్ఎంఈ తదితర సర్వేలన్నింటినీ అనుకున్న గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్లు సమర్పించిన వెంటనే నష్టపరిహారం చెల్లిస్తాం

రైల్వే రోడ్డు విస్తరణలో భాగంగా భవనాలు కోల్పోయిన వారు, ఆ భవనాలకు సంబంధించిన డాక్యుమెంట్లు సమర్పించిన వెంటనే నష్టపరిహారాన్ని చెల్లిస్తామని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు తెలిపారు. ఈ అంశంపై శుక్రవారం తన ఛాంబర్‌లో విలేకరులతో ఆయన మాట్లాడారు. రైల్వే రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా భవనాలు కోల్పోయిన యజమానులకు నష్టపరిహారాన్ని అందిస్తున్నామన్నారు. గడిచిన రెండు నెలల వ్యవధిలో రూ. 32 లక్షలు అందించామన్నారు. ఇందులో చెక్కుల రూపంలో రూ. 10.52.637, సిఎఫ్ఎంఎస్ ద్వారా రూ.20,88,27 నష్టపరిహారం చెల్లించామన్నారు. మిగిలిన వారు ఎవరైనా ఉంటే వారి భవనాలకు సంబంధించిన డాక్యుమెంట్లను పురపాలక సంఘ కార్యాలయంలో అందించిన వెంటనే నష్టపరిహారం చెల్లిస్తామన్నారు.

రైతుల గురించి మాట్లాడే అర్హత వైసిపికి లేదు..

ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

సాగునీటి సంఘాల ఎన్నికల నిర్వహణపై గ్రామస్తులతో మాట్లాడుతున్న పల్లె రఘునాథరెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి రూరల్

గడచిన ఐదేళ్లలో వైసిపి రైతులను అన్ని విధాలా మోసం చేసింది.. అలాంటి పార్టీకి రైతుల గురించి మాట్లాడే అర్హత లేదని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తెలిపారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ వైసిపి కలెక్టరేట్ వద్ద శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో రైతులెవరూ లేరని, అంతా వైసిపి నాయకులు, కార్యకర్తలే ఉన్నారన్నారు. వైసిపి పాలనలో రైతుల సంక్షేమాన్ని పూర్తిగా గాలికి వదిలేశారనీ మండిపడ్డారు. జగన్ ప్రభుత్వ హయాంలో రైతులకు ఒక్క డ్రిప్, స్ప్రింక్లర్ ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో పోలవరాన్ని పూర్తిగా సర్వనాశనం చేశారన్నారు. అమరావతి రైతులను జైలుకు పంపిన చరిత్ర అప్పటి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌కే దక్కుతుందన్నారు. 2014లో టీడీపీ హయాంలో రాష్ట్రంలో రూ.2600 కోట్లు రైతులకు ఇన్సూరెన్స్ వస్తే ఒక్క అనంతపురం ఉమ్మడి జిల్లాకే రూ.1650 వచ్చిన విషయాన్ని వైసిపి నేతలు తెలుసుకోవాలన్నారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 1200 కోట్లు కేంద్రం నుంచి ఇన్సూరెన్స్ వస్తే దాన్ని తుంగలో తొక్కిన చరిత్ర ఆ పార్టీదన్నారు. రైతుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. రాష్ట్రాభివద్ధి జరగాలన్నా, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే సాధ్యమవుతుందని తెలియజేశారు.

సాగునీటి సంఘాల ఎన్నికలు సజావుగా నిర్వహించండి

పుట్టపర్తి క్రైమ్ : పుట్టపర్తి నియోజకవర్గంలో శనివారం జరగనున్న సాగునీటి సంఘాల ఎన్నికలను రాజకీయాలకు అతీతంగా చేపట్టాలని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు సూచించారు. శుక్రవారం పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని కూటమి పార్టీ నాయకులతో సమావేశమై ఎన్నికలకు సంబంధించిన అంశాలపై చర్చించారు. పుట్టపర్తి నియోజకవర్గంలో 15 చెరువుల పరిధిలో సాగునీటి సంఘాల ఎన్నికలు జరుగుతున్నాయన్నారు. ఇందులో అన్నిచోట్లా ఏకగ్రీవం అయ్యేలా చూసుకోవాలన్నారు. రైతుల అభివద్ధిని దృష్టిలో ఉంచుకుని ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోందని తెలిపారు. పార్టీలకతీతంగా ఆయకట్టు రైతులు కలిసి కట్టుగా ఐక్యంగా ఈ ఎన్నికల్లో ఏకగ్రీవం అయ్యేలా మాట్లాడుకోవాలన్నారు.

చాదర్‌ను తీసుకెళ్తున్న మంత్రి సవిత

బాబయ్య సన్నిధిలో మంత్రి సవిత చాదర్ సమర్పణ

ప్రజాశక్తి-పెనుకొండ

పట్టణంలోని బాబయ్యస్వామి దర్గా ఉరుసు మహోత్సవం సందర్భంగా శుక్రవారం మంత్రి సవిత రాష్ట్ర ప్రభుత్వం తరపున చాదర్ సమర్పించారు. ఆమెతో కలిసి రాష్ట్ర మైనారిటీ సలహాదారుడు షరీఫ్ దర్గాను సందర్శించారు. దర్గా పీఠాధిపతి తాజ్ బాబా మంత్రులకు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. చాదర్ సమర్పణ అనంతరం వారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ప్రభుత్వ పాఠశాలకు చేయూత

మిన్ షియోకిమోకు విద్యార్థినుల సత్కారం

ప్రజాశక్తి-సోమందేపల్లి

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో షెడ్డు, వంటగది నిర్మాణానికి ఆర్థిక సహకారం అందిస్తామని కియా అనుబంధ సంస్థ ఎస్ఎల్ఎపి అధినేత మిన్ షియోకిమో తెలిపారు. పాఠశాల పూర్వ విద్యార్థులు మనోజ్‌స్వామి, సత్యనారాయణ సహకారంతో శుక్రవారం ఎస్-ఎల్ఎపి అధినేత ప్రభుత్వ పాఠశాలను సందర్శించగా విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది సాదర స్వాగతం పలికారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చాలామంది పేద విద్యార్థులు చదువుకుంటు న్నారని వారికి సహాయ సహకారాలు అందిస్తే ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి చేరుకుంటారని తెలిపారు. మా సంస్థ నుంచి అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయ బృందం సంస్త అధినేతను పూలమాల, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు నంజుండప్ప, రామాంజనేయులు, పిడి వన్నూరప్ప, సుధాకర్, వెంకటరమణ, రామారావు, గిరిధర్, ఉమాదేవి, భారతి, స్వప్న, లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

యువతకు క్రీడలతో ప్రత్యేక గుర్తింపు

నందమూరి తారకరత్న మెమోరియల్ క్రికెట్ టోర్నీ ప్రారంభంలో డాక్టర్ సురేంద్ర

ఎంజిఎం క్రీడా మైదానంలో టోర్నీని ప్రారంభిస్తున్న డా॥సురేంద్ర, జెవి.అనిల్‌కుమార్

ప్రజాశక్తి-హిందూపురం

యువత చదువుతోపాటు క్రీడల్లో కూడా భాగస్వాములు కావడం వల్ల ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్ర, మాజీ మున్సిపల్ ఛైర్మన్ జెవి.అనిల్ కుమార్‌లు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నందమూరి తారకరత్న మెమోరియల్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. తొలుత తారకరత్న మతి పట్ల మౌనం పాటించి అటు పార్టీ ఇటు చలనచిత్ర రంగంలో తారకరత్న సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ నందమూరి తారకరత్న గుర్తుగా డైనమిక్ క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం జరుగుతోందన్నారు. టోర్నమెంట్ విజేతగా నిలిచే జట్టుకు రూ.లక్ష నగదు బహుమతితో పాటు ట్రోఫీ అందజేయనున్నట్లు తెలిపారు. ఉత్తమ బ్యాట్స్ మ్యాన్, ఉత్తమ బౌలర్, ఉత్తమ క్రీడాకారుడు, ఉత్తమ వ్యాల్యూ ప్లేయర్ వంటి అవార్డులను కూడా అందజేయనున్నట్లు తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించడం పట్ల సమాజంలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ క్రీడలు అభివద్ధి కోసం ఎన్నో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. స్థానిక ఎంజీఎం క్రీడా మైదానంలో గతంలో నిర్మాణం మధ్యలో ఆగిపోయిన ఇండోర్ స్టేడియంలో త్వరలోనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. క్రీడల వల్ల మానసిక ఆరోగ్యంతో పాటు శారీరక దఢత్వం కూడా పెరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రీడలపై అవగాహన పెంచుకొని అభ్యసనం చేయాలన్నారు. క్రీడలపై ఎంతో ఆసక్తి కనబరిచిన తారకరత్న కు గుర్తుగా ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ తోపాటు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు నైతిక విలువలు అవసరం

ప్రజాశక్తి-హిందూపురం

విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలను పెంపొందించాలని ఉపాధ్యాయులకు రాష్ట్ర పరిశీలకులు కల్పనా సూచించారు. మండల పరిధిలోని బిట్ ఇంజినీరింగ్ కళాశాలలో ఒకటి రెండు తరగతులకు బోధిస్తున్న ఉపాధ్యాయులకు తెలుగు, ఇంగ్లీష్, గణితంపై 4వ స్పెల్ శిక్షణ కార్యక్రమం జరుగుతోందన్నారు. ఈ శిక్షణను శుక్రవారం రాష్ట్ర పరిశీలకులు కల్పన పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయులు పాఠశాల గదుల్లో విద్యార్థులకు చదువుతో పాటు నైతిక విలువలు, దేశ భక్తులు, స్వాతంత్ర్య సమరయోధుల గురించి వివరించాలన్నారు. చిన్న వయస్సు నుంచే వారిలో దేశ భక్తిని పెంపొందించడం మంచి ఫలితాలు వస్తాయన్నారు. చిన్నారుల అభ్యసన సమయంలో వారి భాషపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి, మంచి భాషను నేర్పించాలని తెలిపారు. గణితంలో కూడా చతుర్విధ ప్రక్రియలు నేర్పించాలని సూచించారు. ఈ శిక్షణలో మండల విద్యాశాఖ అధికారులు హెచ్.గంగప్ప, ఆంజనేయులు నాయక్, శేషాచలం, ఆర్పీలు రాజు, అశ్వత్తప్ప, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

యుటిఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ పేపర్లు పంపిణీ

ప్రజాశక్తి-కదిరి అర్బన్

మోడల్ పేపర్లు అందిస్తున్న ఎమ్మెల్యే కందికుంట

యుటిఎఫ్ ఉపాధ్యాయ సమస్యలపై పోరాడడమే కాకుండా విద్యార్థుల శ్రేయస్సు కోసం ఏటా మోడల్ పేపర్లు ప్రచురించడం అభినందనీయమని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. యుటిఎఫ్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పదో తరగతి మోడల్ పేపర్లను శుక్రవారం ఎమ్మెల్యే పట్టణంలోని ఎపి గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు పంపిణీ చేశారు. దాత బ్రహ్మానందరెడ్డి సహకారంతో హార్ట్ టు హెల్ప్ ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు మూడే రవినాయక్ ఆధ్వ ర్యంలో మండలంలో పదో తరగతి చదువుతున్న 225 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నైపుణ్యం, అనుభవజ్ఞం కలిగిన ఉపాధ్యాయులచేత మోడల్ పేపర్లు రూపొందించి అతి తక్కువ ధరకు విద్యార్థులకు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ డి.శ్రీనివాసులు జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు మల్లికార్జున, ఆజాం బాషా, మున్సిపల్ టీచర్స్ మధుసూదన్, కిశోర్, జబీబుల్లా, ట్రస్టు ప్రధానకార్యదర్శి పురుషోత్తంనాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటి ముందు మౌన దీక్ష చేస్తున్న మహిళ

ఆస్తి పంపకంలో అన్యాయంపై మౌనదీక్ష

ప్రజాశక్తి-హిందూపురం

ఆస్తి పంపకాల్లో తమకు అన్యాయం జరిగిందని ఓ మహిళ ఇంటి ముందు బైఠాయించి మౌన దీక్ష చేస్తున్న సంఘటన శుక్రవారం హిందూపురంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి బాధితురాలు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలోని మేళాపురం దండు రోడ్డు కంసలి పనిచేసే లక్ష్మీ ప్రసాద్ ఆస్తి విషయాల్లో తమకు రాకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని లక్ష్మీప్రసాద్ సోదరి కుమార్తె వసంత లక్ష్మి అనే మహిళ ఆయన ఇంటి ఎదుట మౌన దీక్షకు బైఠాయించింది. తమ తల్లిదండ్రుల సంపాదించిన ఆస్తిని సక్రమంగా పంపకాలు చేయకుండా మోసం చేస్తున్నారని, మౌన నిరాహార దీక్ష చేపట్టినట్లు ఆమె తెలిపింది. మా అవ్వ, మా అమ్మకు రావాల్సిన ఆస్తిని గతంలో ఇవ్వడం జరిగిందన్నారు. ఆమెకు చివరి సమయంలో వీరంతా బలవంతంగా ఇంటి నుంచి బయటకు నెట్టి ఆస్తిని మొత్తం రాయించుకుని తమకు మోసం చేస్తున్నారని వసంత లక్ష్మి ఆరోపించింది. గత నెల రోజులుగా సక్రమంగా ఆస్తి పంపకాలు చేయాలని కోరుతున్నా పట్టించుకోవడం లేదని, దీంతో నిరాహార దీక్షకు పూనుకున్నట్లు పేర్కొంది. లక్ష్మీ ప్రసాద్ తన వద్ద డబ్బు ఉందని, రాజకీయ పలుకుబడి ఉందని చెబుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని వాపోయింది. ఈ విషయంలో తనకు న్యాయం జరిగే వరకూ దీక్షను కొనసాగిస్తానని వసంతలక్ష్మి స్పష్టం చేసింది.

సాగు నీటి సంఘాల ఎన్నికలు సజావుగా నిర్వహించండి : ఆర్డీవో

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శనివారం నిర్వహించే సాగు నీటి సంఘాల ఎన్నికలను సజావుగా నిర్వహించాలని ఆర్డీవో మహేష్ తెలిపారు. ఎన్నికలపై శుక్రవారం డివిజన్ పరిధిలోని ఇరిగేషన్ డిఈలు, ఏఈలు, డిఎస్‌పి, సిఐలు, ఎస్ఐలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆర్‌డిఓ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియను ఉదయం 7 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ నిర్వహించాలన్నారు. అందరూ పకడ్బందీగా తమ విధులు నిర్వర్తించాలన్నారు. ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

చెత్తతో సంపద కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిపిఒ సమత

సచివాలయ నిర్వహణ భేష్ : డిపిఒ

ప్రజాశక్తి-చిలమత్తూరు

మండలంలోని కోడూరు పంచాయతీలో సచివాలయ నిర్వహణ చక్కగా ఉందని డిపిఒ సమత కితాబునిచ్చారు. ఆమె శుక్రవారం కోడూరు తోపులోని సచివాలయాన్ని సందర్శించి ఉద్యోగుల హాజరు, తదితర రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే పలు సర్వేల గురించి ఆరా తీశారు. మరింత మెరుగ్గా పనిచేసి ఆదర్శ పంచాయతీగా నిలబెట్టాలన్నారు. అనంతరం చెత్తతో సంపద కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడ ఏర్పాటు చేస్తున్న వర్మి కంపోస్ట్, తడి, పొడి చెత్త నుంచి సంపద సృష్టించే విధానంపై కార్మికులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ ప్రభుదాస్, కార్యదర్శి భాస్కర్, నాగేంద్ర, సర్పంచి మురళీ, తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సుకు హాజరైన దివ్యాంగులు

దివ్యాంగులు స్వశక్తిపై జీవించాలి

ప్రజాశక్తి-కొత్తచెరువు

దివ్యాంగులు స్వశక్తిపై ఆధారపడి జీవించాలని ఎపిసీ ఆర్ల శ్రీనివాసులు, పుట్టపర్తి ఆర్డీవో సువర్ణ తెలిపారు. స్థానిక ఎస్‌ఎల్‌వి ఫంక్షన్ హాలులో ఆర్డీటి ఆధ్వర్యంలో నిర్వహించిన మూడు రోజుల అవగాహన సదస్సును శుక్రవారం ప్రారంభించగా జిల్లా వ్యాప్తంగా 150 మంది దివ్యాంగులు పాల్గొన్నారు. ఎపిసీ, ఆర్డీవో మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేటు సంస్థలు అందించే సంక్షేమ పథకాలను దివ్యాంగులు వినియోగించుకోవాలన్నారు. హక్కులు, చట్టాల గురించి తెలుసుకోవాలన్నారు. గ్రూపులు ఏర్పాటు చేసుకుంటే బ్యాంకులు రుణాలు ఇస్తాయన్నారు. కార్యక్రమంలో ఆర్డీటి ఎటిఎల్ సంజీవరెడ్డి, న్యాయ సేవ అధికారి శివప్రసాద్, లీడ్ బ్యాంకు మేనేజర్ రమణకుమార్, నైపుణ్య అభివృద్ధి అధికారి చైతన్య కుమార్, అడిషనల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ జ్యోతి, సూపరింటెండెంట్ పుష్పలత, ఎంఇఒ గోపాల్‌నాయక్, వ్యవసాయ అధికారి నటరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాగి సాగు విస్తీర్ణం పెంపుపై సదస్సు

ప్రజాశక్తి-మడకశిర

మండలంలోని ఆర్.అనంతపురం గ్రామంలో శుక్రవారం రాగి పంట సాగు విస్తీర్ణం పెంపుపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు సనావుల్లా, మడకశిర సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణమీనన్, ఏవో తిమ్మప్ప హాజరయ్యారు. సనావుల్లా మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ నికర ఆదాయాన్ని ఇచ్చే రాగి పంట విస్తీర్ణాన్ని పెంచాలని సూచించారు. రాగి పంటకు ప్రభుత్వం కనీస మద్దతు ధర రూ. 4290 ప్రకటించిందన్నారు. తెగుళ్లను తట్టుకొని అధిక దిగుబడినిచ్చే వంగడాలు, ఇంద్రావతి, తిరుమల కొత్త రకాలను సాగు చేయాలని రైతులకు తెలిపారు. అలాగే పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. తెగుళ్ల నివారణ చర్యలను వివరించారు. కార్యక్రమంలో సర్పంచి అంజనమ్మ, రైతు సేవా కేంద్రం సిబ్బంది శిల్ప, పవన్‌కుమార్‌రెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వీరభద్రస్వామి ఆలయానికి రూ. 2 లక్షల విరాళం

ప్రజాశక్తి-గుడిబండ

మండలంలోని పిసి గిరి గ్రామంలో నూతనంగా నిర్మించిన వీరభద్రస్వామి ఆలయానికి కర్ణాటక లోని ధర్మస్థల శ్రీమంజునాథస్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 2 లక్షల విరాళం అందించారు. శ్రీ వీరభద్ర స్వామి ఆలయ ట్రస్ట్ అధ్యక్షులు వీరభద్రస్వామి మాట్లాడుతూ ధర్మస్థల శ్రీమంజునాథ స్వామి ట్రస్ట్ ఉచిత విద్య, సామూహిక వివాహాలు, ఆలయాలకు విరాళాలు, తదితర సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. కార్యక్రమంలో శ్రీమంజు నాథ ట్రస్ట్ ప్రతినిధి దినేష్, ఆలయ ప్రతినిధులు సదాశివగౌడ్, పవన్‌కుమార్, నాగభూషణ, తిప్పేస్వామి, బసవరాజు, కొంకల్లు లింగయ్య, రమేష్, అర్చకులు యోగేష్ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

విరాళం అందిస్తున్న ధర్మస్థల మంజునాథ స్వామి ట్రస్ట్ సభ్యులు

వైద్య శిబిరంలో మాట్లాడుతున్న హరీష్‌బాబు

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ఉచిత ఆరోగ్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీష్‌బాబు సూచించారు. పట్టణంలోని ఎన్జీవో హోంలో డిప్యూటీ డిఎంహెచ్‌ఒ సెల్వియా సల్మాన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ శిబిరం ఏర్పాటు చేశామన్నారు. శిబిరంలో క్యాన్సర్, గుండె, కిడ్నీ, ఎముకలు, బీపీ, షుగర్, తదితర వ్యాధులకు బెంగళూరు లోని వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు పరీక్షలు చేయడంతో పాటు అవసరమైన వారికి శస్త్రచికిత్స చేస్తారన్నారు. పరీక్షలు చేయించుకునే వారి పేర్లను స్థానిక ఎఎన్ఎం లేదా ఆశా కార్యకర్త నమోదు చేసుకోవాలని తెలిపారు. శిబిరంలో తాడిమర్రి, ధర్మవరం, ధర్మవరం పిహెచ్‌సి, యుపిహెచ్‌సి వైద్యాధికారులు, సూపర్వైజర్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

టేకులోడును పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తాం

ప్రజాశక్తి-చిలమత్తూరు

కూటమి ప్రభుత్వం మండలంలోని టేకులోడు వద్ద పరిశ్రమలు ఏర్పాటు చేసి మండలాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తుందని టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ తెలిపారు. మండలంలోని కోడూరు గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో వారు మాట్లాడారు. కోడూరులో నూతన పిహెచ్‌సి, ఉన్నత పాఠశాల మంజూరు చేసినట్లు తెలిపారు. వైసిపి హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలను నిగ్గు తేల్చాలని అధికారులను కోరారు. తహశీల్దార్ యూనస్ బాబు మాట్లాడుతూ ఆన్‌లైన్‌కాబడ్డ భూములపై ప్రభుత్వం విచారణ జరిపిందని త్వరలోనే చర్యలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి అంజన్న, సర్పంచి మురళి, సోమప్ప, గంగాధర్, నందీశప్ప, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న టిడిపి మండల కన్వీనర్ రంగారెడ్డి

'పిఎం సూర్యఘర్ యోజన'ను సద్వినియోగం చేసుకోండి

ఎపి ఎస్‌పిడిసిఎల్ ఎస్ఈ సురేంద్ర, ఈఈ శివరామ్

ప్రజాశక్తి-బత్తలపల్లి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎపి ఎస్‌పిడిసిఎల్ ఎస్ఈ సురేంద్ర, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శివరామ్ పిలుపునిచ్చారు. జిల్లాలోని ఐదు పంచాయతీల్లో రూఫ్ టాప్ సోలార్ ఏర్పాటు చేయడానికి మోడల్ పంచాయతీలుగా ఎంపిక చేశామని, వీటిలో ఎంపికైన ఉత్తమ పంచాయతీకి కేంద్ర ప్రభుత్వం రూ. కోటి నగదు బహు మతి ప్రకటించిందన్నారు. స్థానిక ఆర్‌కె ఫంక్షన్ హాలులో శుక్రవారం పిఎం సూర్యఘర్ యోజన పథకంపై ట్రాన్స్‌కో ఏఈ శివయ్య అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్ఈ, ఈఈ మాట్లా డుతూ ప్రకృతి సిద్ధమైన కలుషితం లేని విద్యుత్‌ను ప్రతి ఇంట పైనా ఉత్పత్తి చేసుకోవడానికి కేంద్రం రాయితీ ఇస్తోందన్నారు. ఇళ్లపైన సోలార్ ప్యానల్ ఏర్పాటుకు 5 ప్రముఖ సోలార్ ప్రయివేట్ కంపెనీలు ముందుకొచ్చాయన్నారు. ఉత్పత్తి చేసుకున్న విద్యుత్‌ను తమ అవసరా లకు ఉపయోగించుకుంటూ ఆర్థికంగా లబ్ధి కూడా పొందవచ్చు అన్నారు. ఈ పథకం అమలుకు బ్యాంకులు రుణసాయం చేస్తాయన్నారు. ఆర్థిక స్తోమత లేని వారు బ్యాంకుల నుంచి రుణం పొంద వచ్చు అన్నారు. ఎస్‌బిఐ బత్తలపల్లి బ్రాంచ్ మేనేజర్ సుభాష్, ఫీల్డ్ ఆఫీసర్ జాన్‌మోసెస్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ లింగన్న మాట్లాడుతూ సూర్యఘర్ యోజన పథకానికి బ్యాంకుల ఆర్థిక చేయూతపై వివరించారు. సిబిల్ స్కోర్ ఆధారంగా 7 శాతం వడ్డీతో బ్యాంకులో రుణాలు ఇస్తామ న్నారు. నెడ్ క్యాప్ డెవలప్మెంట్ ఆఫీసర్ కిశోర్, జడ్పిటిసి కోటి సుధ సోలార్ విద్యుత్ వాడకం, ఆర్థికాభివృద్ధిపై వివరించారు. కంపెనీ విక్రేతలు సోలార్ ప్యానల్, మన్నిక, ధరల వ్యత్యాసాన్ని వివరించారు. అనంతరం విద్యుత్ సిబ్బంది, సోలార్ కంపెనీ విక్రేతలు ఏర్పాటు చేసిన సోలార్ ప్లేట్ల ప్రదర్శనను వినియోగదారులు పరిశీలించి వాటి వివరాలు తెలుసుకున్నారు. సదస్సులో ధర్మవరం సబ్ డివిజన్ డిఈఈ నరసింహారెడ్డి, ఉప సర్పంచి కోటి గోపీనాథ్, బిజెపి మండల కన్వీనర్ ఆకులేటి వీరనారప్ప, జనసేన మండల కన్వీనర్ పురంశెట్టి రవి, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, విద్యుత్ సిబ్బంది, వినియోగదారులు పాల్గొన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న విద్యుత్ శాఖ ఎస్ఈ సురేంద్ర

పద్మశాలీయుల సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పద్మశాలీయ సామాజిక వర్గం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పద్మశాలీయ సంఘం నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులు పుత్తా రుద్రయ్య, జింకా నాగభూషణం తెలిపారు. పట్టణంలోని మార్కం డేయ కల్యాణ మండపంలో శుక్రవారం కులబాంధవులు, పెద్దల సమక్షంలో బహుత్తమ పద్మశాలీయ సంఘం నూతన అధ్యక్షుడిగా పుత్తా రుద్రయ్య, ఉపాధ్యక్షుడిగా జింకా నాగభూషణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ సమన్వయంతో మార్కండేయస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పేదల కోసం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఏటా నిర్వహించే మార్కండేయ స్వామి కల్యాణ మహోత్సవాలను వైభవంగా నిర్వహిస్తామన్నారు. అనంతరం నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులను పద్మశాలీయ కులస్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పోలంకి వెంకటరామయ్య, గుర్రం లక్ష్మీనారాయణ, జింకా గోవిందు, పోలంకి హరి, జింకా పురుషోత్తం, జింకా గిరి, జానపాటి మోహన్, మెటికల కుళ్లాయప్ప, రంగా శ్రీనివాసులు, పడకల భాస్కర్, ఊట్ల నరేంద్ర, పోలంకి హరి, పద్మశాలీయ కుల బాంధవులు పాల్గొన్నారు.

నూతన అధ్యక్ష, ఉపాధ్యక్షులు రుద్రయ్య, నాగభూషణం

కదిరిలో రెవెన్యూ సదస్సులో పాల్గొన్న అధికారులు

భూ సమస్యల పరిష్కారానికే సదస్సులు

ప్రజాశక్తి-నంబులపూలకుంట

గ్రామాల్లో భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు జిల్లా భూ సర్వే ఎడి, మండల స్పెషల్ ఆఫీసర్ పి.విజయశాంతి తెలిపారు. మండలంలోని పి.కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం తహశీల్దార్ దేవేంద్రనాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా భూ సర్వే ఎడి మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలను పరిష్కరించినప్పుడే పల్లెలు అభివృద్ధి బాటలో పయనిస్తాయన్నారు. సమస్యలు ఉన్న పల్లెలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉంటాయన్నారు. దీంతో భూ సమస్యలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందినదన్నారు. రైతుల నుంచి అందిన అర్జీలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. సదస్సులో ఎంపిడిఒ అంజనప్ప, విఆర్వోలు రఘునాథ్, అనూష, మండల సర్వేయర్ జిలాని, రుషి, సచివాలయం సిబ్బంది నందకిషోర్‌రెడ్డి, భార్గవ, ఆంజనేయులునాయక్ పాల్గొన్నారు.

తాడిమర్రి : తాడిమర్రిలో తహశీల్దార్ సి.భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో ప్రజలు భూ సమస్యలపై అర్జీలు ఇచ్చారు. వాటిని పరిశీలించి పరిష్కరిస్తామని రెవెన్యూ అధికారులు తెలిపారు. సదస్సులో ఎంపిడిఒ రంగారావు, మండల సర్వేయర్ సుశాంతి, జూనియర్ అసిస్టెంట్ దినేష్‌బాబు, వీఆర్వోలు రేవతి, రాజుకుళ్లాయప్ప, గ్రామ సర్వేయర్ హేమ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.నడం జరిగింది.

సమస్య పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

కదిరిటౌన్ : కదిరి రూరల్ మండలంలోని బత్తలపల్లి గ్రామంలో శుక్రవారం గ్రామ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట సన్యాసి శర్మ మాట్లాడుతూ గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తోందన్నారు. రైతులు, ప్రజలు అర్జీలు ఇచ్చి సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో తహశీల్దార్ మురళీకృష్ణ, ఎంపిడిఒ కె.పోలప్ప, మండల సర్వేయర్ ప్రభంజన్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీ కేదార్‌నాథ్, వీఆర్వో, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సాగునీటి సంఘాల ఎన్నికలకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి-సోమందేపల్లి

మండలంలో దాదాపు 17 గ్రామాల చెరువులకు పోలీస్, రెవెన్యూ శాఖల సహకారంతో సాగు నీటి సంఘాల ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఇరిగేషన్ ఏఈ రమేష్ తెలిపారు. మండలంలోని చల్లపల్లి, చాలకూరు, పందిపర్తి, మంచేపల్లి, నడింపల్లి, ఈదులబల్లాపురం, మండ్లి, తుంగోడు, ముద్దపుకుంట, రూకులపల్లి, బ్రహ్మసముద్రం, మాగే చెరువు, సుద్ధకుంటపల్లి, వెలదడకల, జూలుకుంట, పందిపర్తి, సోమందేపల్లి చెరువులకు సంబంధించిన ఆయకట్టు భూముల రైతులతో ఎన్నికలు జరుగుతున్నట్లు తెలిపారు. 14వ తేదీ ఉదయం 8 గంటలకు పోలింగ్ సెంటర్‌కు ఓటు హక్కు కల్గి ఉన్న రైతులు పట్టాదారు పాసుపుస్తకం, ఏదైనా ఓటరు, ఆధార్ కార్డు తీసుకురావాలన్నారు. 8 నుంచి 9 గంటల వరకూ రైతుల వివరాలు సేకరిస్తారు. ఎన్నికలు నిర్వహించే గదుల్లో వారిని సమావేశపరుస్తారు. ఏకాభిప్రాయం ద్వారా ఎంపిక చేసుకునేందుకు 40 నిమిషాల వరకూ అవకాశం ఇస్తారు. కుదరనిచో టిసి మెంబర్లను ఓటింగ్ ద్వారా ఎన్నుకుంటారు. మధ్యాహ్నం 3 నుంచి ఎంపికైన ఆరుగురు టిసి మెంబర్ల నుంచి అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఎన్నుకుంటారు. దీంతో ఎన్నిక ప్రక్రియ ముగుస్తుంది.

నేడు సాగునీటి సంఘాల ఎన్నికలు

కదిరి టౌన్ : నియోజకవర్గంలోని 18 పెద్ద చెరువుల సాగునీటి సంఘాలకు శనివారం ఎన్నికలు నిర్వహిస్తున్నారు. పోటీలో పాల్గొనే అభ్యర్థులు ఆ గ్రామంలో ఉన్న చెరువు కింద సాగుదారుడై ఉండాలి. ఎటువంటి క్రిమినల్ కేసులు నమోదై ఉండకూడదు. ప్రస్తుతం రాజకీయ పదవిలో కొనసాగకూడదు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఇరిగేషన్ అధికారులు ఏర్పాట్లు చేసినట్లు డీఈ గంగాధర్ తెలిపారు.

ప్రతి వాహనాన్ని పరిశీలించాలి

ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగ ముద్దయ్య

ప్రజాశక్తి-హిందూపురం

కర్నాటక నుంచి ఆంధ్ర వైపు వస్తున్న ప్రతి వాహనాన్ని చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలించాలని ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ నాగముద్దయ్య సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం చిలమత్తూరు మండలం కోడికొండ చెక్ పోస్ట్ వద్ద ఉన్న ఎక్సైజ్ శాఖ పోస్టును అసిస్టెంట్ కమిషనర్ మునిస్వామి, జిల్లా ఎక్సైజ్ అధికారి గోవింద నాయక్, ఏఈఎస్ నరసింహతో కలసి డిప్యూటీ కమిషనర్ నాగముద్దయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను ఆయన పరిశీలించారు. చెక్ పోస్టులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమ రవాణాను ఆపాలంటే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలాన్నారు. ఈ కార్యక్రమంలో చెక్ పోస్ట్ సిఐ రామ్మోహన్, హిందూపురం ఎక్సైజ్ సిఐ లక్ష్మీదుర్గయ్య, ఎస్ఐ ఫరూక్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

చెక్ పోస్టులో సిసి కెమెరాలను ఏర్పాటు చేస్తున్న పోలీసులు

స్వామివారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న ఎమ్మెల్యే రాజు కుటుంబ సభ్యులు

స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పణ

ప్రజాశక్తి-మడకశిర రూరల్

వ్యాసరాయలు ప్రతిష్టించిన మండలంలోని భక్తరహళ్లి గ్రామంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి, జిల్లేడుగుంట గ్రామంలో ఆంజనేయస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే ఎంఎస్.రాజు సతీమణి ఉమాదేవితో కలిసి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అంతకుముందు ఆలయ అర్చకులు, దేవాదాయ శాఖ అధికారులు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం తీర్థ ప్రసా దాలు అందజేశారు. ఎమ్మెల్యే వెంట టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఆయన సతీమణి సిద్ధగంగమ్మ, తదితరులు ఉన్నారు.

దస్తావేజు లేఖరులకు న్యాయం చేయండి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

గదుల గుడ్‌విల్, బాడుగ విషయంలో న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం దస్తావేజు లేఖరులు మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్‌కి వినతి పత్రం ఇచ్చారు. వారు మాట్లాడుతూ మున్సి పల్ సిబ్బంది గతంలో తమ నుంచి గుడ్ విల్ మొత్తాన్ని బలవంతంగా వసూలు చేసిందని, ఇప్పుడు గుడ్‌విల్ కట్టలేని పరిస్థితిలో ఉన్నామని వాపోయారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో దస్తావేజు లేఖరులు మల్లికార్జున, మహేష్, అల్లం రామాంజి, గోపి, బాలాజీ, వెంకటేష్, మహేంద్ర, భాస్కర్, పవన్, అనిల్, రామాంజి, మల్లికార్జున, కీర్తి, వాజిద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయునికి యుటిఎఫ్ పరామర్శ

ప్రజాశక్తి-మడకశిర

ఇటీవల ప్రమాదానికి గురై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రొళ్ల మండలం లోని హెచ్‌టి.హళ్లి పాఠశాల ఉపాధ్యాయుడు వెంకటరామిరెడ్డిని యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు కె.భూతన్న, మడకశిర అధ్యక్షులు వివిఎన్ మాలింగప్ప, రొళ్ల మండల ఉపాధ్యాయులు పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు.

రేగాటిపల్లిలో పోలీసుల గ్రామసభ

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

మండలంలోని రేగాటిపల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి రూరల్ ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు గ్రామసభ నిర్వహించారు. ఎస్ఐ మాట్లాడుతూ శనివారం జరిగే సాగునీటి సంఘాల ఎన్నికల్లో అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా అందరూ సహకరించాలన్నారు. గ్రామంలో అసాంఘిక కార్యక్రమాల గురించి తెలిస్తే సమాచారం ఇవ్వాలన్నారు.

మాల మహానాడు ప్రధాన కార్యదర్శికి శుభాకాంక్షలు

ప్రజాశక్తి-గుడిబండ

మండలంలోని జమ్మలబండ గ్రామానికి చెందిన మాలమహానాడు నాయకులు గోవిందరాజు ఇటీవల మండల నూతన ప్రధాన కార్యదర్శిగా ఎంపికయ్యాడు. దీంతో ఆయనను శుక్రవారం మండల మాల మహానాడు సంఘం నాయకులు శ్రీనాథ్, టిడిపి సీనియర్ నాయకులు జయరామ్ మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

జూనియర్ కళాశాలలో అన్నదానం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

పట్టణంలోని కళాజ్యోతి సర్కిల్ వద్ద ఉన్న బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం ధర్మవరం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ లక్ష్మీకాంత్‌రెడ్డి, కళాశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ బండి వేణుగోపాల్ ఆధ్వర్యంలో 445 మంది బాలికలకు భోజనం ఏర్పాటు చేశారు. ధర్మవరం మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడు గుంటప్ప అడ్వకేట్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సహకారం అందించారు.

నేరాలు ఘోరాలు

కుటుంబ కలహాలతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-పెనుకొండ

కుటుంబ కలహాలతో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన శుక్రవారం పెనుకొండలో చోటు చేసుకుంది. ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాలు.. పట్టణంలోని జగనన్న కాలనీలో నివాసం ఉంటున్న శ్రీనివాసులు(49) టాటా ఏస్ వాహనం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. చిన్న కుమార్తె కొన్ని నెలల క్రితం ప్రేమ వివాహం చేసుకోవడంతో శ్రీనివాసులు మానసికంగా కృంగిపోయాడు. భార్య శ్యామల బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లగా ఇంట్లో ఒక్కడే ఉన్న శ్రీనివాసులు గురువారం రాత్రి కిటికీకి లుంగీతో ఉరి వేసుకున్నాడు. ఉదయం చుట్టుపక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

పోలీసుల అదుపులో హత్య కేసు నిందితులు.?

ప్రజాశక్తి-కొత్తచెరువు

కొత్తచెరువు సమీపంలోని రైల్వే ట్రాక్ పక్కన బుధవారం రాత్రి జరిగిన హత్య కేసులో నిందితు లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలుస్తోంది. నల్లమాడ మండలంలోని బుగ్గల పల్లి గ్రామానికి చెందిన గాండ్ల రాజశేఖర్ విద్యుత్ కాంట్రాక్టర్ పనులు చేసేవాడు. అతడు పెనుకొండ మండలంలోని ఓ గ్రామంలో టిఫిన్ సెంటర్ నిర్వహించే మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని ఆమెకు రూ. 5 లక్షలు అప్పుగా ఇచ్చినట్లు తెలిసింది. ఆ డబ్బు చెల్లించాలని అతడు ఆమెను పలుమార్లు అడిగినా ఆమె చెల్లించలేకపోయింది. ఓ వైపు డబ్బులు తిరిగి చెల్లించలేకపోవడం, వివాహేతర సంబం ధం గురించి తెలియడంతో ఆమె భర్త, తమ్ముడు కలిసి పథకం ప్రకారం మరికొందరితో కలిపసి బుధవారం రాత్రి కాంట్రాక్టర్‌ను కిడ్నాప్ చేసి రాడ్లతో కొట్టి చంపేసినట్లు తెలుస్తోంది. హత్య కేసులో ఆరుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది.

కర్నాటక మద్యం విక్రేత అరెస్ట్

ప్రజాశక్తి-గుడిబండ

మండలంలోని కొంకల్లు గ్రామానికి చెందిన నాగభూషణంను అరెస్ట్ చేసి అతడి నుంచి 30 కర్నాటక మద్యం ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజాకుళ్లాయప్ప తెలి పారు. ఎస్ఐ మాట్లాడుతూ కొంకల్లు గ్రామంలో నాగభూషణం అక్రమంగా కర్నాటక మద్యం విక్రయి స్తున్నట్లు సమాచారం అందడంతో సిబ్బందితో వెళ్లి దాడులు చేసి అదుపులోకి తీసుకున్నామన్నారు. అతడి వద్ద 30 కర్నాటక మద్యం(90 ఎంఎల్) పాకెట్లు లభ్యమైనట్లు తెలి పారు. ఎవరైనా గ్రామాల్లో మట్కా, పేకాట, గ్యాంబ్లింగ్, అక్రమ మద్యం, తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే సమాచారం ఇవ్వాలని కోరారు.

'వడ్డెర సంఘంపై పరువు నష్టం దావా వేస్తా'

ప్రజాశక్తి-పెనుకొండ

వడ్డెర సంఘం నాయకులు అసత్య ఆరోపణలు చేయడం తగదని మండ లంలోని ఆర్.లోచర్ల గ్రామానికి చెందిన రైతు బ్రహ్మానందరెడ్డి తెలిపారు. పట్టణంలోని ఆర్అండ్‌బి అతిథి గృహంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మూడు రోజుల క్రితం పెనుకొండ మండలం గుట్టూ రులో జిల్లా వడ్డెర్ల సంఘం నాయకులు తనపై అసత్య ప్రచారం చేశారన్నారు. ఆర్ఎల్. కొత్తూరులో వడ్డెర్ల భూములు ఆక్రమించానని చెప్పడం అవాస్తవమన్నారు. పెనుకొండకు చెందిన పద్మనాభరావుకు చెందిన భూములను 2021లో అగ్రిమెంటు చేసుకొని 2022లో ఆయన కుమారులు కృష్ణారావు, బద్రిరావు, వసంతరావు, సత్యనారా యణరావు తనకు రిజిస్టర్ చేయిం చారన్నారు. తాను ఎవరి భూములను ఆక్రమిం చలేదని, ఎవరిపై దౌర్జన్యాలు, భయభ్రాంతులకు పాల్పడలేదని వివరించారు. వడ్డెర్లకు భూ యజమాని చేయించిన అగ్రిమెంట్లు ఉంటే న్యాయ పోరాటం చేయాలని హితవు పలికారు. తనపై అసత్య ఆరోపణలు చేసి ప్రతిష్టకు భంగం కలిగించిన వడ్డెర సంఘం నాయకులపై పరువు నష్టం దావా వేస్తానని తెలిపారు.

శ్రీసత్యసాయి సేవా సమితి సేవలు స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

రోగులకు సేవ చేయడం అదృష్టమని శ్రీసత్యసాయి సేవా సమితి కన్వీనర్ నామా ప్రసాద్ తెలి పారు. పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో శుక్రవారం 380 మంది రోగులు, వారి సహాయకులకు భోజనం ప్యాకెట్లను వైద్యులు, నర్సుల చేత పంపిణీ చేశారు. అనంతరం గర్భిణులకు స్వీట్లు అందజే శారు. వారు మాట్లాడుతూ రిటైర్డ్ రేడియాలజిస్ట్ శ్రీవారి రామ్మోహన్‌రావు సహకారంతో ఈ సేవా కార్యక్రమం చేపట్టామన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మాధవి మాట్లాడుతూ శ్రీసత్య సాయి సేవా సమితి సేవలు ఎందరికో స్ఫూర్తినిస్తాయని తెలిపారు. సేవా కార్యక్రమాలకు సహకరించే దాతలు 9966047044, 903044065లో సంప్రదించాలన్నారు.

దుర్గాభవానీ గ్రామోత్సవం

ప్రజాశక్తి-కొత్తచెరువు

కొత్తచెరువులో శుక్రవారం దుర్గాభవానీ గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన మాలధారులు పెద్దమ్మ ఆలయం నుంచి పురవీధుల గుండా వాహనంపై దుర్గ భవాని మూలవిరాటుని ఊరేగింపు నిర్వహించారు. చిన్నారులు జ్యోతులు పట్టి స్వామి వెంట నడిచారు భక్తులు కొబ్బరికాయలు కొట్టి ముక్కుబడులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో దుర్గాభవాని భక్తులు, ప్రజలు, పాల్గొన్నారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

ఓబుళదేవరచెరువుకు సమీపంలోని అయ్యప్పస్వామి ఆలయంలో శుక్రవారం ట్రాన్స్‌కో ఏఈ రామసూరరెడ్డి సహాయ సహకారాలతో 250 మంది అయ్యప్ప మాలాధారులకు అన్నదానం ఏర్పాటు చేసినట్లు ఆలయ నిర్మాణ సంకల్పకులు పచ్చార్ల ఆంజనేయులునాయుడు తెలిపారు. ముందుగా ఏఈ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ నెల 17వ తేదీ సచివాలయ సెక్రటరీ రామలింగారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి భక్తులకు అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లైన్‌మెన్లు శీను, గంగాధర్, రామాంజి, ఆలయ సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

ఫసల్ బీమా ప్రీమియం చెల్లించండి

ప్రజాశక్తి-నంబులపూలకుంట

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ప్రీమియం చెల్లిస్తే ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలకు జరిగిన నష్టాన్ని తిరిగి పొందవచ్చునని ఎంపిఇఒ ఆంజనేయులునాయక్ తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయ బోరు బావుల కింద సాగు చేసిన వేరుశెనగ, వరి, శనగ, పొద్దుతిరుగుడు, జొన్న, తదితర పంటలు సాగు చేసిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. హెక్టార్‌కు రూ. 900 చెల్లించాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందిస్తుంద న్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం

ప్రజాశక్తి-రొద్దం

మండలంలోని బూచర్ల గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త చాకలి తిమ్మయ్య అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందాడు. విషయం తెలుసుకొన్న మంత్రి సవిత భర్త వెంకటేశ్వరరావు ఆ గ్రామం వెళ్లి తిమ్మయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. అదే గ్రామంలో మూడు రోజుల క్రితం మృతి చెందిన ఉప్పర అంజి ఇంటికి వెళ్లి వారి కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం మండలంలోని రెడ్డిపల్లి గ్రామ ఎస్సీ కాలనీలో టిడిపి కార్యకర్త వెంకటరమణప్ప అనారోగ్యంతో మృతి చెందగా పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందజేశారు. ఆయన వెంట మండల నాయకులు మాధవనాయుడు, నరహరి, నరసింహులు, చంద్రమౌళి, చిన్నప్పయ్య, వెంకట రామిరెడ్డి, నరసింహులు, బాషా, డీలర్లు ఉన్నారు.



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న వెంకటేశ్వరరావు